క్లుప్తంగా

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రబృందం

కోదాడ రూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండకి చెందిన షేక్ మజీద్ మరణించడంతో అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. దీంతో కొమరబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997– 98 విద్యా సంవత్సరంలో మజీద్‌తో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.21,500లు పోగు చేసి మంగళవారం మిత్రుడి కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో పూర్వమిత్రులు మామిడి రామారావు, ఉపేందర్, దాసరి జయసూర్య, బత్తుల లింగరాజు, పసుపులేటి అంజిబాబు, కృష్ణ, ధనమూర్తి, చెన్ననాయుడు, జానీ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి సన్మానం



సన్మానిస్తున్న యువజన సంఘం సభ్యులు

మునగాల : మండలంలోని రేపాలలో ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన సామపంగు హారిక, రైల్వే శాఖలో ఉద్యోగం సాధించిన గంట ప్రదీప్‌తో పాటు ఉస్మానియా యూనివర్సిటీలో ఫిజిక్స్, బోటనీ సబ్జెక్ట్‌ల్లో పీజీ సీట్లు సాధించిన మేరుగు నరేందర్, పేరెల్లి శ్రావ్యలను మంగళవారం బాబు జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హైదరాబాద్ డిగ్రీ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సాంపంగు రమేష్, జూనియర్ కాలేజీ లెక్చరర్ డా.సీమా ఆంజనేయులు, డా.సాంపంగు ముత్యాలయ్య, గ్రామపెద్దలు పేరెల్లి వెంకన్న, సోమన్న, బాబు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

నేరేడుచర్ల : ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా నేరేడుచర్లలో పోలియో వ్యాధిగ్రస్తులైన సునీత, సైదులు, నాగమణిలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసర సరుకులు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, యడవల్లి సత్యనారాయణరెడ్డి, కె.సీతారాంరెడ్డి, సుంకర క్రాంతికుమార్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, రంగారెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిల్లలమర్రి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కీత రామనాథం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డీఎస్ రాజు, ఉపాధ్యక్షులుగా బి.శ్రీనివాసాచారి, ఆర్‌పీ గౌడ్, కోశాధికారిగా దేవరం రాంరెడ్డి, కార్యదర్శులుగా కె.అంజయ్య, సీహెచ్.రమేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా డి.వెంకటరెడ్డి, ఐ.రామకృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా కోల నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులుగా నరేందర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో స్థానిక విలేకరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా సందీప్

మునగాల : యూత్ కాంగ్రెస్ పార్టీ తాడువాయి గ్రామ శాఖ అధ్యక్షుడిగా దాచేపల్లి సందీప్ నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం తాడువాయిలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్‌ల చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు కారింగుల వెంకన్న, జిల్లేపల్లి బాలకృష్ణ, రమేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

గరిడేపల్లి : యువజన, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసేది ఏఐవైఎఫ్ మాత్రమేనని ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పంగ సైదులు, మెండె లింగరాజు అన్నారు. హైదరాబాద్‌లో ఈ నెల 29, 30 తేదీల్లో జరిగే ఏఐవైఎఫ్ రెండవ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. షేక్ హలీం, నందిపాటి సతీష్, పంగ వేణు, రహీం, వంశీ, సతీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

మేళ్లచెరువు: మండలంలోని హేమ్లాతండాలో మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని గడ్డివాము దగ్ధమైంది. గ్రామానికి చెందిన భూక్యా బాలు, ఆగి, రాంచంద్, లకుపతికి చెందిన గడ్డివాములు పక్కపక్కనే ఉండగా.. తండా యువకులు దసరా సందర్భంగా బాణసంచా పేలుస్తుండగా గడ్డివాములకు నిప్పు ంటుకొని మంటలు వ్యాపించాయి. సుమారు 14 ట్రక్కుల గడ్డి దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు.

భద్రయ్య మృతికి సంతాపం

గరిడేపల్లి : మండల కేంద్రంలో గత 25 ఏళ్లుగా పాన్‌షాప్ నిర్వహిస్తున్న మాదారపు భద్రయ్య (55) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. భద్రయ్యకు భార్య, కూతురు ఉన్నారు. ఆయన మృతి పట్ల స్థానికులు, మండల ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు.

కోదాడలో బీఆర్‌ఎస్ అడ్రస్ గల్లంతు

● ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కోదాడ : కోదాడ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ అడ్రస్ గల్లంతు అవ్వడం ఖాయమని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కోదాడలోని 24వ వార్డుకు చెందిన బీఆర్‌ఎస్ కౌన్సిలర్ మైసా రమేష్ కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు ఉత్తమ్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలోనే మున్సిపాలిటీకి చెందిన మరో 10 మంది బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు తెలిపారు. కాగా, ఆదివారం ఇద్దరు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, గుండపనేని పద్మనాగేశ్వరరావులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ కౌన్సిలర్ల సంఖ్య మూడుకు చేరింది.



కోదాడ : కౌన్సిలర్ రమేష్‌కు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మఠంపల్లి : కాంగ్రెస్‌లో చేరిన అల్లీపురంనకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు

కాంగ్రెస్‌లోకి పలు పార్టీల నాయకులు

మఠంపల్లి : మండలంలోని అల్లీపురంలో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఆయా పార్టీలకు రాజీనామా చేసి స్థానిక సర్పంచ్ కోళపూడి వెంకయ్య, మాజీ సర్పంచ్ బోగాల పిచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోదాడలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో వీరారెడ్డి, నరసింహారెడ్డి, నరేందర్‌రెడ్డి, వీరబాబు, మాదవరావు, వెంకన్న, జోజి, లాజర్, లక్ష్మయ్య, బంగారం, రాజేష్, నాగరాజు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గంగసాని ఎల్లారెడ్డి, కాల్వపల్లితండా సర్పంచ్ సుజాతాసక్రునాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆంతోని, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అవినీతి రహిత పాలన

● మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

అనంతగిరి : అవినీతి రహిత పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో అనంతగిరి మండలం గోల్‌తండాకు చెందిన 50 కుటుంబాలు పార్టీలో చేరారు. వారికి ఆమె పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు బాబునాయక్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి ఆహ్వానం

అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మర్రి సంతోష్ ఇంటికి పద్మావతి రెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా సంతోష్‌ను కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు. నాయకులు దేగ కొండయ్య, అంబడికర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మునగాల : మండలంలోని తాడువాయికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. కోదాడలోని క్యాంపు కార్యాలయంలో సైదులుకు మాజీ ఎమ్మెల్యే పద్మావతి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, బ్లాక్ కాంగ్రెస్ మునగాల అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్, నాయకులు వెంకన్న, వీరయ్య, రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.



మునగాల : పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి

మునగాలలో..

నడిగూడెం : మండల కేంద్రంలో వడ్డెర కాలనీకి చెందిన పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో గుంజా పెద వెంకన్న, పల్లపు భూపాల్, ఉప్పతల శ్రీను, గుంజా మురళి, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, పందిరి వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, వెంకన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : కోదాడలో ఈ నెల 29న జరగబోయే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. మంగళవారం కోదాడ బీఆర్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ బ్రహ్మం, కల్లూరి పద్మజ, వెంపటి మధు, గంధం పాండు, కోట మధు, ఎస్‌కే.షఫీ, ఖాజామొయినొద్దీన్, కాటంరెడ్డి ప్రసాదరెడ్డి, మెదర లలిత, సంగిశెట్టి గోపాల్, సూర్యనారాయణ, ఖదీర్, వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.



కోదాడ : ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

సుద్దముక్కపై దసరా ఉత్సవం



కోదాడఅర్బన్ : కోదాడపట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు వెగ్గలం నరేష్‌చారి విజయదశమి సందర్భంగా అంగుళం సుద్దముక్కపై అద్భుత కళాఖండాలు ఆవిష్కరించాడు. దీనిపై పాలపిట్ట, దుర్గామాత, బతుకమ్మను చెక్కి తన ప్రతిభను చాటుకున్నాడు. నరేష్ గతంలో అంగుళం సుద్ద ముక్కపై అనేక కళాఖండాలను ప్రతిబింబించి అనేక అవార్డులు, రివార్డులు, బిరుదులు అందుకున్నారు. కాగా నరేష్ రూపొందించిన కళాకండాన్ని కోదాడలో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డేకు అందజేసి అభినందనలు అందుకున్నారు.

ఓటు అడిగే హక్కు బీఆర్‌ఎస్‌కే ఉంది : ఎమ్మెల్యే

హుజూర్‌నగర్‌రూరల్ : రాష్ట్రంలో పేదల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, అభివృద్ధి చేస్తున్నందున ప్రజల దగ్గరికి వెళ్లి ఓటు అడిగే హక్కు బీఆర్‌ఎస్ పార్టీకే ఉందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గోపాలపురంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

కనకదుర్గ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

హుజూర్‌నగర్ : దసరా పండుగను పురస్కరించుకుని హుజూర్‌నగర్‌లోని కనకదుర్గ ఆలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, రజిత దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీఆర్‌ఎస్ ప్రచార వాహనాలకు పూజలు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుండా ఫణికుమారి, ఏఎంసీ మాజీ చైర్మన్ కె.వెంకటరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : కనకదుర్గ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి దంపతులు

బీఆర్‌ఎస్‌లో చేరికలు

చింతలపాలెం మండలానికి చెందిన టీడీపీ నాయకుడు, మాజీ కోఆప్షన్ సభ్యుడు సైదాతో పాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చింతలపాలెంలో గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి

హుజూర్‌నగర్ : అవుట్ సోర్సింగ్, ఎస్ఎంఆర్ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఏరియా హాస్పిటల్‌లో సీఐటీయూ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలను తీసి వేసి కార్మికులు నేరుగా జీతాలు ఇవ్వాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వలన్నారు. కార్యక్రమంలో శ్రీను, నాగరాజు, కె.శ్రీను, రామతులసి, పద్మ, ఉష, గోపమ్మ, సైదమ్మ, రఘురాం, వెంకన్న, కమణ, శ్రీలక్ష్మి, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాత చిలుకూరులో తాగునీటి కష్టాలు



పాత చిలుకూరులో ట్యాంకర్ వద్ద నీరు పట్టుకుంటున్న గ్రామస్తులు

చిలుకూరు : పాత చిలుకూరులో తాగు నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ నీరు రాక, మోటార్లు మరమ్మతులకు గురవ్వడంతో గ్రామ పంచాయతీ సరఫరా చేసే నీరు అందడం లేదు. దీంతో మంగళవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామంలో ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయడంతో నీటి కోసం మహిళలు ఎగబడ్డారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపి నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

'చలో హైదరాబాద్'ను జయప్రదం చేయాలి

మునగాల : ఎస్సీ వర్గీకరణ సాధనకు హైదరాబాద్‌లో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వచ్చే నెల 7వ తేదీన నిర్వహించబోయే మాదిగల విశ్వరూప బహిరంగ సభ (చలో హైదరాబాద్)ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపూరి మాదిగ కోరారు. మంగళవారం మండలంలోని కలకోవలో చలో హైదరాబాద్ కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 26న సూర్యాపేటలోని పదవ వార్డులో జరిగే జిల్లా సన్నాహక సదస్సుకు మందకృష్ణ మాదిగా హాజరు కానున్నందున ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లంజేపల్లి శ్రీను మాదిగ, నాయకులు పాతకొట్ల నాగరాజు, మాతంగి ఏసుబాబు, చిర్రా అంజయ్య, మునగలేటి వెంకన్న, మునగలేటి నాగయ్య, సాంపంగు గోపి, సోమయ్య, కోటయ్య, గోవర్ధన్ పాల్గొన్నారు.



చలో హైదరాబాద్ కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బహుజన రాజ్యాధికారమే ధ్యేయం

గరిడేపల్లి : బహుజన రాజ్యాధికారమే ధ్యేయమని, బహుజన రాజ్యస్థాపనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని గడ్డిపల్లి, ఎర్రగుంట గ్రామాల్లో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీని గద్దె దించడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అమరవరపు వెంకటేశ్వర్లు, జిలకర్ర రామస్వామి, గడ్డం శ్రీదేవి, పవన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న బీఎస్పీ నాయకులు

నేటి నుంచి బేతవోలులో కబడ్డీ పోటీలు

చిలుకూరు: మండలంలోని బేతవోలు గ్రామంలో దసరా పండుగ సందర్భంగా న్యూ నెమ్మాది గురవయ్య మెమోరియల్ యూత్ ఆధ్వర్యంలో నేటి నుంచి అయిదు రోజుల పాటు ఆల్ ఇండియా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు నెమ్మాది నాగరాజు, కార్యదర్శి నెమ్మాది రాంబాబు, గేమ్స్ కార్యదర్శి నెమ్మాది డానియేలు సోమవారం తెలిపారు. కబడ్డీ పోటీల్లో భాగంగా మొదటి బహుమతి రూ.1,00,016, షీల్డ్, రెండో బహుమతి రూ. 70,016, ల్డ్ , మూడో బహుమతి రూ.50,016 మరియు షీల్డ్ , నాల్గో బహుమతి రూ. 40,016, షీల్డ్ , ఐదవ బహుమతి రూ. 30,016 షీల్డ్ , ఆరో బహుమతి రూ. 25,016 షీల్డ్ , ఏడవ బహుమతి రూ. 20,016 షీల్డ్ , ఎనిమిదవ బహుమతి రూ. 15,016 షీల్డ్ తో పాటు బెస్ట్ రైటర్, బెస్ట్ డిఫెండర్, బెస్ట్ డిఫెన్స్ టీం, బెస్ట్ ఆల్ రౌండర్ ఉన్నట్లుగా తెలిపారు. ఈ పోటీలకు ఆంధ్రా, తెలంగాణ, తమిళనాడు, హర్యానా, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి ఇన్విటేషన్ టీమ్‌లు వస్తున్నట్లుగా తెలిపారు. అలాగే బేతవోలు గ్రామ స్థాయి కబడ్డీ పోటీలు ఉన్నట్లుగా తెలిపారు. గ్రామ స్థాయిలో మొదటి బహుమతి రూ. 5,016, ద్వితీయ బహుమతి రూ. 3,016, మూడో బహుమతి రూ. 2,016తో పాటు ప్రత్యేక బహుమతులు ఉన్నట్లుగా తెలిపారు. ఈ పోటీలను ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్‌రావు, ఉత్తమ్ పద్మావతితో పాటు గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు ప్రారంభింస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని కోరారు.

శివాలయం పూజారి రామశర్మ మృతి



పూజారి రామశర్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలోని శ్రీ త్రిలింగేశ్వర (శివాలయం) ఆలయం పూజారి రెంటా రామశర్మ (58) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. మండలంలో అందరికి సుపరిచితుడైన రామశర్మ పొనుగోడు శివాలయ పూజారిగా 30 ఏళ్లుగా పని చేస్తున్నారు. రామశర్మకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కాగా ఎమ్మెల్యే సైదిరెడ్డి రామశర్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా సర్పంచ్ జోగు సరోజినిపిచ్చిరెడ్డి, ఎంపీటీసీలు రామసైదులు, మేళ్లచెరువు వెంకటరమణతో పాటు పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, జోగు అరవింద్‌రెడ్డి, మాశెట్టి శ్రీహరి, సైదిరెడ్డి, చామకూరి అంజి, పూజారులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టు వద్ద రూ.3,65,300 పట్టివేత

హుజూర్‌నగర్ (చింతలపాలెం): చింతలపాలెం మండలంలోని పులిచింతల ప్రాజెక్టు వద్ద గల అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద మంగళవారం వాహన తనిఖీల్లో భాగంగా రూ.3,65,300 సీజ్ చేసినట్లు ఎస్‌ఐ సైదిరెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా క్రోసూరు మండలం అందుకూరు గ్రామానికి చెందిన గూడూరి నీలయ్య నుంచి రూ.80వేలు, గుంటూరు జిల్లా అచ్చంపేట మండలం నరేశ్వరపాలెంకు చెందిన కొట్టే నాగరాజు నుంచి రూ.70వేలు, నరేశ్వరపాలెం గ్రామానికే చెందిన కొట్టే గోపిరాజు నుంచి రూ.1,35,300, అచ్చంపేట మండలం గ్రాంధసిరి గ్రామానికి చెందిన కిలారి నర్సయ్య నుంచి రూ.80వేలు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నగదుకు సరైన ఆధారాలు చూపకపోవడంతో ఎన్నికల అధికారులకు అప్పగించినట్లు ఎస్‌ఐ తెలిపారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

వైభవోపేతంగా దుర్గామాత శోభాయాత్ర



పాలకవీడు : మూసీఒడ్డుసింగారంలో దుర్గామాత శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్తులు

పాలకవీడు :మండలవ్యాప్తంగా ప్రతిష్ఠించిన దుర్గామాత శోభాయాత్రను సోమ, మంగళవారాల్లో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కోలాట ప్రదర్శన నిర్వహించారు.

చిలుకూరు : మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న కనకదుర్గమ్మ ఊరేగింపును భక్తులు కనుల పండువగా నిర్వహించారు.



చిలుకూరులో..

బృదావనపురంలో అన్నదానం

నడిగూడెం : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బృందావనపురంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ పి.ఏడుకొండలు, నడిగూడెం సహకార సంఘం చైర్మన్ పుట్ట రమేష్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం

నడిగూడెం : కోదాడలో ఈ నెల 29న నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని తెల్లబల్లి, రామాపురం, చాకిరాల, రత్నవరం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ మార్తి ఉపేందర్, నాయకులు దేవబత్తిని సురేష్‌ప్రసాద్, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, దేవబత్తిని వెంకటనర్సయ్య, యాతాకుల వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా జ్ఞానయ్య



జ్ఞానయ్య

హుజూర్‌నగర్ : బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా హుజూ ర్‌నగర్‌కు చెందిన పోతుల జ్ఞానయ్య నియమితులయ్యా రు. ఈమేరకు మంగళవారం ఆయనకు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్‌ముఖ్ నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, నాయకులు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆనందోత్సాహాలతో విజయదశమి వేడుకలు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో దసరా పండుగను ప్రజలు సోమ, మంగళవారాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో జమ్మి చెట్టు వద్ద సంప్రదాయబద్ధంగా శమీపూజ నిర్వహించారు. అనంతరం పాలపిట్టను దర్శించుకున్నారు. పలు చోట్ల ఆయుధపూజ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మునగాల : అయ్యప్ప దేవాలయంలో శమీ పూజ చేస్తున్న గ్రామ పెద్దలు



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలోని ఆలయంలో అమ్మవారికి పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు



చిలుకూరులో వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు



కోదాడఅర్బన్ : నయానగర్‌లో ఎస్పీ రాహుల్ హెగ్డేకు స్వాగతం పలుకుతున్న ఉత్సవ నిర్వాహకులు



హుజూర్‌నగర్‌రూరల్ : గోపాలపురంలోని ఆలయంలో శమీ పూజ చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి దంపతులు



హుజూర్‌నగర్ : జమ్మి పూజలో పాల్గొన్న పుర ప్రముఖులు



కోదాడఅర్బన్ : వాసవీ భవన్‌లో శమీ పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి



నేరేడుచర్ల : విజయదుర్గ ఆలయంలో జమ్మి చెట్టు వద్ద పూజలు చేస్తున్న భక్తులు



మేళ్లచెరువు : శివాలయంలో శమీ పూజ నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు



గరిడేపల్లి : పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ చేస్తున్న ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది



మోతె : శమీ పూజలో పాల్గొన్న ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు